# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 09 డిసెంబరు , 2024 | పేజీలు :05


## ప్రైవేట్ ఉపాధ్యాయ అధ్యాపక, పట్టభద్రుల సమస్యలపై పోరాటం




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**ప్రైవేట్ ఉపాధ్యాయ అధ్యాపక పట్టభద్రుల సమస్యల కోసం పోరాడుతానని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య అన్నారు. ఆదివారం జిల్లా ప్రెస్‌క్లబ్‌లో టిఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నానని ఉపాధ్యాయ అధ్యాపక, పట్టభద్రుల సమస్యలపై గత 18 సంవత్సరాల నుండి నిరంతరం పోరాటం చేస్తున్నామనానరు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పట్టభద్రుల అందరి మద్దతుతోటే బరిలో నిలుస్తున్నానని తప్పకుండా అందరూ ఆదరించి మీ అమూల్యమైన ఓటును వేయగలరని వేడుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజేష్ యాదవ్, టిఎల్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, టిఎల్‌ఎఫ్ పట్టణ అధ్యక్షులు గజానంద్, నాయకులు మురళి, విజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కాసులు కురిపిస్తున్న ఇసుక దందా





**ప్రజాపక్షం /మల్లాపూర్ :**జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గత కొద్ది రోజులుగా ఇసుక అక్రమ రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేసిన అది కాస్తా కొద్ది రోజులకే పరిమితం అయింది. మండలం చుట్టు గోదావరి, పెద్ద వాగులలో ఇసుక నిల్వలు భారీగా ఉండడంతో ఇసుక మాఫియా అక్రమ రవాణాకు తెరలేపింది. అధికారుల కళ్లకు గంతలు కట్టి రేయింబవళ్లు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇలా ఇసుక దందా చేస్తున్న ఇసుక మాఫియా తమకు అడ్డు అదుపు లేకపోవడంతో ఇసుక దందా కాసులు కురిపిస్తుండడంతో తోచిన కాడికి సమర్పించుకుని తమ దందాను మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా నడిపించుకుంటున్నారు. అధికారులకు మామూళ్లు ముట్టకపోతే దాడులు చేయడం, ముందస్తుగానే మాముళ్లు అందితే అసలు ఇసుక దందానే జరుగుతుందా, మా దృష్టికి రాలేదనే కోణంలో వివరణ ఇస్తు తప్పించుకుంటున్నారు. ట్రాక్టర్లు కాకుండా భారీ వాహనాల్లో కూడా రాత్రివేళల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న అధికారులకు తెలిసినప్పటికి కాసులు ఇచ్చుకో.. దందాలు చేసుకో.. అనే విధంగా పని చేస్తున్నారు. గోదావరి తీర ప్రాంత గ్రామాలైన మొగిలిపేట, ఓబులాపూర్, కొత్తదామరాజుపల్లి, వాల్గొండ గ్రామాలలో ఇసుక దందా పగటివేళలలోనే తరలివెళ్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. బాధ్యత గల అదికారులు తమ బాద్యతలను మరిచి విధులు నిర్వరిస్తున్నారో ఏమోననే సందేహాలు పలువురిలో భిన్నంగా వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు అడ్డుకట్టవేస్తారా...? సరే అని తుడచిపెట్టుకుంటారా.. వేచి చూడాలి...

### ఇంటింటికీ ఇంటర్నెట్ సేవలను
## టీ -ఫైబర్ ద్వారా అందిస్తాం

- ✻ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- ✻ ఇంటి నుంచే 150 రకాల పౌర సేవలు అందించేందుకు మీ సేవ యాప్ సిద్ధం
- ✻ ఫైలెట్ ప్రాజెక్టు కింద 3 గ్రామాలలో సేవలు ప్రారంభం
- ✻ టీ- ఫైబర్ యాప్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను టీ ఫైబర్ ద్వారా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్,ఐటీ ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మంత్రి డి. శ్రీధర్ బాబు హైదరాబాద్ లో టీ ఫైబర్ యాప్ ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తో కలిసి లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ముత్తారం మండలం అడవి శ్రీరాం పూర్ గ్రామ పంచాయతీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు సమీక్షంలో ఐటీ పరిశ్రమల శాఖ మన రాష్ట్రంలో 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్, గ్లోబల్ ఎన్విరాన్మెంట్, లెన్స్ కార్ట్ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు అందించే టిఫైబర్ యాప్ ద్వారా టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ టీవీ , కంప్యూటర్ వంటి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా 3 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ ఫైబర్ యాప్, ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్స్ సౌకర్యాలు కల్పించామని, ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలు విస్తరిస్తామని అన్నారు. టీ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా మొదటి సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ అందిస్తామని అన్నారు. మీ సేవా ద్వారా 150 రకాల పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్ సిద్ధం చేయడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో క్యూఎస్కే లను ఏర్పాటు చేయనుందని అన్నారు. షాపింగ్ మాల్స్ మెట్రో స్టేషన్లు సమీకృత కలెక్టరేట్లు, ఇతర ప్రాంతాలు ఇంటరాక్టివ్ క్యూఎస్కే ద్వారా ప్రజల పౌర సేవలు పొందవచ్చని, దరఖాస్తు నింపడం చెల్లింపులు చేయడం సర్టిఫికెట్ ప్రింట్ తీసుకునే అవకాశాలు కల్పిస్తామని అన్నారు. మీ సేవలో ప్రభుత్వం కొత్త సర్వీసులు చేర్చిందని, పర్యాటకశాఖ హోటల్స్, పర్యాటక ప్యాకేజీల బుకింగ్, దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వయో వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ సర్టిఫికెట్ల జారి, అటవీ శాఖకు సంబంధించి వన్యప్రాణుల బాధితులకు సహాయం కొత్తవి జారి, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు తరలించేందుకు అనుమతులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్, టెలిఫోన్ కనెక్షన్ అందించినందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, జెడ్పిటిసి,ఇఒ నరేందర్, మంథని ఆర్‌డిఓ సురేష్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించని
## పంచాయతీ సెక్రెటరీలు..!





**ప్రజాపక్షం/ముధోల్:**గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే పంచాయతీ సెక్రెటరీలదే కీలకం అయితే ముధోల్ మండలంలోని పలు గ్రామాల పంచాయతీ సమయ పాలన పాటించరని వినికిడి,ఉదయం నుండి సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు తెరిచి ఉండాల్సిన గ్రామ పంచాయతీ కార్యలయం మధ్యాహ్నం సమయం కాకముందే తలుపులు మూసి తాళం వేసేస్తున్నారు.ఇదే విషయం సదరు పంచాయతీ సెక్రెటరీలను అడగగా తమకు జూమ్ మీటింగ్ ఉండడంతో మండల కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు.ఏది ఏమైనా పంచాయతీ సెక్రెటరీలు గ్రామ పంచాయతి కార్యాలయం సాయంత్రం వరకు తెరిచి ఉంచాల్సిన నిబధనలను బేఖాతరు చేస్తున్నారనేది స్పష్టం.ఇదే విషయం ఎంపిడిఓ శివప్రసాద్‌ని అడగగా 11.30 నుండి 2 గంటల వరకు జూమ్ మీటింగ్ ఉన్న విషయం వాస్తవమేనని తెలిపారు.కార్యాలయం మాత్రం తప్పకుండా సాయంత్రం వరకు తెరిచి ఉంచాల్సిన బాధ్యత మాత్రం పంచాయతీ సెక్రెటరీలదేనని స్పష్టం చేశారు.విధుల్లో నిర్లక్ష్యం,సమయ పాలన పాటించని వారిపై తప్పకుండ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# పద్మశాలీల అభ్యున్నతికి కృషి, మాజీ ఎంఎల్ఎ అనిల్ కుమార్ యాదవ్

ఈరవత్రి అనిల్ కుమార్






**ప్రజాపక్షం/నందిపేట్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మనం పోరాటం చేశాం, అయినా మనకు భాగ స్వామ్యం ఎందుకు లేదు. సమాజంలో రాజ్యాధికారం లేకుంటే విలువ ఉండదు హక్కులు సాధించుకోవాలి. మెజార్టీ వర్గానికి ప్రాతినిధ్యం దక్కాలని, ప్రభుత్వం తర పున నావంతు కృషి చేస్తానని రాష్ట్ర మైనింగ్ కార్పొరే షన్ ఛైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఇరవత్రి అనిల్ కుమార్ అన్నారు. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఆదివారం పద్మశాలీల ఐక్యత శంఖారావం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చారు. మెయిన్ రోడ్డు నుంచి మంగళ హార తులతో పద్మశాలి మహిళలు స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశాం. కొండా లక్ష్మణ్ బాపూజీ, సిరిపురం యాదయ్య పోరాటం చేసిన భాగస్వామ్యం లేదని బాదను వ్యక్తం చేశారు. పద్మశాలీలు వెనకబడి ఉన్నమాట వాస్తవమే నని, ప్రభుత్వం తరపున నా వంతు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జివో 29తో బిసిలకు న్యాయం జరిగిందని, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఒక్క నోటిఫి కేషన్ రాలేదని, అదే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. కుల గణన 1932లో జరిగిందని, మళ్లీ ఇప్పుడు జరు గుతుందని దీనివల్ల బిసిలకు అందరికి న్యాయం జరు గుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుజ్జిటి వెంకట నర్సయ్య, అయిలాపూర్ పద్మశాలి సంఘ అధ్యక్షులు అవదూత నర్సయ్య, కార్యవర్గ సభ్యులు, యువజన సంఘ సభ్యులు, మహిళలు, పద్మశాలి కుల స్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను సన్మా నించారు. మాజీ సంఘ అధ్యక్షులను సన్మానించారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఇరవత్రి అనిల్**

నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామ ర్శించారు. పద్మశాలి కులస్తులు అవదూత లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# పద్మశాలీలు రాజకీయంగా రాణించాలి

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :**పద్మశాలీలు రాజకీయ రంగంలో ఎద గాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల ఆంజనేయులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గుండా శ్యామ్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ రంగంలో రాణించిన ట్లయితే సంఘ సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు వారి సహకారంతో అభివృద్ధి చెందవచ్చని అన్నారు. ఆర్థిక వ్యాపార రంగాలను రాణించాలని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలకు రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుండా శంకర్, నల్ల కనకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గడదాసు మల్లయ్య, ఆసిఫాబాద్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అనుమాండ్ల శ్రీకాంత్ , అల్లె శ్రీకాంత్, మాజీ అధ్యక్షుడు కోమటిపల్లి లింగయ్య, సిరిపురం భద్రయ్య పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపారవేత్త శివాజీ మృతి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యా పారవేత్త,మయూరి హోటల్స్ అధినేత వెలగపూడి శివాజీ అలియాస్ మయూరి శివాజీ శనివారం రాత్రి మరణించారు.తాతల,తండ్రుల కాలం నుంచి హోటల్స్ వ్యాపారంలో పేరుగాంచిన కుటుంబం నుంచి వచ్చిన శివాజీ నిర్మల్ జిల్లా కేంద్రంలో మయూరి హోటల్స్ విస్తరణలో కృషి చేశారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అగ్రశ్రేణి హోటల్ గా ఆయన తీర్చిదిద్దారు.హోటల్స్ వ్యాపారంతో పాటు నిజామాబాద్ జిల్లాలో చేపల పరిశ్రమను కూడా ఆయన నెలకొ ల్పారు.అందరితో సన్నిహితంగా ఉండే శివాజీ మృతి తో నిర్మల్ లో విషాదఛాయలు నెలకొన్నాయి.శివాజీ మృతికి బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి రావు సంతాపం ప్రకటించారు.

# నిర్మల్ జిల్లాకు నిరాశే

## డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చిన నోవోదయ విద్యాలయాల్లో నిర్మల్ జిల్లాకు నిరాశే మిగిల్చిందని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీహరి రావు కేంద్ర ప్రభుత్వం పై మండిప డ్డారు.ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలో ఒక్క నవో దయ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క నవో దయ విద్యాలయం ఏర్పాటు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వం అసమర్థత కు నిదర్శనమే అన్నారు.ఇక్కడున్న బీజేపీ ఎమ్మె ల్యేలు,ఎంపీలు కృషి చేయకపోవటమే ఉమ్మడి ఆదిలాబాద్ వెనుకబాటు తనానికి కారణమ న్నారు.ఇప్పుడు తెలంగాణ లో ఉన్న 9 నవో దయ విద్యాలయాలు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినవే అని వారి రావు గుర్తుచేశారు.ఇప్పటికైనా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు మరో రెండు నవోదయ విద్యాల యాలు ఏర్పాటు చేయాలని ఇక్కడున్న బీజేపీ ఎమ్మెల్యేలు,ఎంపీ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి జిల్లాకు న్యాయం చేయాలని సూచిం చారు.పదేళ్ల కేంద్రంలో అధికారంలో ఉన్న ఒక్క విద్యాలయం ఏర్పాటు చేయకపోవడం బీజేపీ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు.బీజేపీ ప్రభుత్వం విద్య వ్యవస్థ ను బలోపేతం చేయ దంలో పూర్తిగా విఫలమైందన్నారు.

# పంటల అవశేషాలు కాలిస్తే రైతులకు అధిక నష్టాలు

## వ్యవసాయ అధికారి బి.వినీల



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** రైతు సోదరులకు వరి కోత తర్వాత అవశే షాలు వల్ల అధిక నష్టాలు జరిగే అవ కాశం ఉందని జగిత్యాల మండల వ్యవ సాయ అధికారి బి.వినీల తెలియజేశారు. ఆదివారం రోజున జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామంలోని రైతుల పొలాలను సందర్శించి, క్రింది సూచ నలు ఇచ్చారు. పంటల అవశేషాలు కాల్చడం వల్ల గాలి మాలిన్యం ఏర్పడి రైతుల యొక్క శ్వాసక్రియలో ఇబ్బంది కలిగించే అవకాశం ఉంటుందని, రైతులు గత పంటకి అందించినటువంటి నత్రజని భాస్వరం కొటేషన్ అంటే పోషకాలు ఆవిరైపోతాయని, తద్వారా భవిష్యత్తు పంటల కోసం అందుబాటులో ఉండవని, మట్టిలోని పంటకు ఉప యోగపడే సూక్ష్మ జీవులు చనిపోవడం వల్ల పంటకు హాని కలిగించే కీటకాల సజా శత్రువుల లోపంతో ఉత్పత్తి గణనీయంగా పెరిగి రైతుకు వాటి నివారణకు అధిక ఖర్చు పెట్టాల్సి వస్తుందని అన్నారు. వరికొయ్యాలను కాల్చడం వల్ల మృత్తి కలో నీరు మరియు గాలి నిలువ చేసే సామర్థ్యం తగ్గిపోయి నేల సార వంతం తగ్గిపోతుంది. అందువలన రైతులు వరి కోరి కాల్చ కుండా సూపర్ చల్లి భూమిలో కలియ దున్నడం వల్ల భూసారము పెరిగి రైతుకు లాభదాయకంగా ఉంటుందని అందుకోసమే పంటల అవశేషాలు కాల్చడం రైతులకు అధి కంగా నష్టాలు జరిగే అవకాశం ఉందని వాటిని గురించి జగిత్యాల మండల వ్యవసాయ అధికారి బి.వినీల రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధి కారి నాగరాజు, రైతులు బద్దం రవీందర్ రెడ్డి, గంగారెడ్డి, నారాయణ, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నిసే అరెస్టులా..?

## మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** బిఆర్ఎస్ పార్టీ గురుకుల బాట కార్య క్రమంలో భాగంగా విద్యార్థుల నుండి సేకరించిన సమస్యల గూర్చి ఆదివారం రోజున జగి త్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన జగిత్యాల మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా మాజీ జెడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో సౌకర్యాలు అన్నీ ఉంటే గేట్లకు తాళాలు వేసే పరిస్థితి ఎందుకు వస్తుందనిప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును చూస్తుంటే అంధకారంగా కనబడు తుందన్నారు. గురుకుల పాఠశాలల్లో మౌళిక వసతులైన పరిశుభ్రత కొరవడిందని, నాణ్యత లేని ఆహారం అందిస్తు న్నారని దాంతో విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నారని అన్నారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా రాయి కల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని పాఠశాలకు వెళ్లే గేట్లకు తాళాలు వేసి మమ్ములను లోనికి రానీయలేదన్నా రు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నాయకులను అ రెస్టులు చేస్తున్నారు అని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఏం అభి వృద్ధి జరిగిందని విజయోత్సవాలు జరుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యా ప్లో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించి దా నిలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడంతో విద్యార్థులను అక్కడి నుంచి సౌకర్యాలు ఉన్న మల్యాల ప్రా ంతానికి తరలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు జక్కుల వెంకటేష్, మంతెన మధు, రాజే ష్, వెంకటేష్, శ్యామ్, నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

# పూడ్చిన మృతదేహానికి రీ పోస్టుమార్టం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన వేల్పుల కొమురమ్మ అనే మహిళ గత నెల 5 తేదీన మరణించింది. మరణించిన కొమురమ్మ శవాన్ని వారి సొంత వ్యవసాయ భూమిలో పూడ్చారు.అయితే తన తల్లి మృతి పై అనుమానాలు ఉన్నాయంటూ ముత్తారం పోలీస్ స్టేషన్ లో మృతు రాలి కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముత్తారం ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తులో భాగంగా ఆది వారం పాతిపెట్టిన శవానికి రీపోస్టుమార్టం అధికారుల పర్యవేక్ష ణలో నిర్వహించారు.

# ఎరుకల సంఘం జిల్లా కార్యవర్గం

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి జిల్లా ఎరుకల సంఘం నూ తన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుక చేసినట్లు తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెంసారపు తిరుపతి తెలిపారు. ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎన్నిక చేశారు. జి ల్లా అధ్యక్షునిగా మానుపాటి రవి, ప్రధాన కార్యదర్శి అల్లెపు సదన్న, ఉపాధ్యక్షులుగా లొకిని రాజయ్య, మానుపాటి ఆంజనేయులు, రెవెల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా మానుపాటి అనిల్, లోకిని సది, కోశాధికారి అల్లెపు లక్ష్మీ కాంతారావు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/చిగురుమామిడి:**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల రెడ్డి సంఘం ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ నవాబుపేట గ్రామానికి చెందిన కాంతాల మహిపాల్‌రెడ్డి మాతృమూర్తి పుష్పలత అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని, ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన కూతురు శ్రీపతిరెడ్డి కుటుం బాన్ని రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి, రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ పరామర్శలో రెడ్డి ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి, చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక గౌరవ అధ్య క్షుడు వంటకాల సంపత్‌రెడ్డి, మండల ఐక్యవేదిక ప్రధాన కార్య దర్శి కేతిరెడ్డి కొండాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సంధి రాజిరెడ్డి, నవాబుపేట, గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు కూతురు సంపత్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్‌రెడ్డి, నందికొండ మల్లా రెడ్డి, జంగా రాజిరెడ్డి, కాంతాల రాజిరెడ్డి తదితరులున్నారు.

# మల్లన్నకు బోనాలు సమర్పణ



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మల్లాపూర్ మండ లంలోని రత్నాపూర్ గ్రామంలోని మల్లన్న స్వా మి ఆలయంలో భక్తులు ఆదివారం స్వామి వా రికి పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. ఆది వారం దండి వారం కావడంతో పెద్ద ఎత్తున ఆలయానికి భక్తులు చేరుకుని ప్రత్యేక నైవే ద్యాలు వండుకుని స్వామివారికి బోనాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నా రు.

# పెండింగ్ బిల్లుల పరిష్కారానికి 17న 'ధర్మ దీక్ష'

## * తపస్ రాష్ట్ర అధ్యక్షులు



**ప్రజాపక్షం / ధర్మపురి :** పెండింగ్ బిల్లులు సత్వర పరి ష్కారం కోసం ఈ నెల 17న హైదరాబాద్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ఆధ్వర్యంలో ధర్మ దీక్ష చేపట్టనున్నట్లు తపస్ రాష్ట్ర అధ్యక్షులు కాసుగంటి హనుమంత రావు తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహుడిని ఆదివారం ఆయన దర్శించుకున్నారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డిఏ, పిఆర్‌సి వెంటనే అమలు చేయా లని, 317 జీవో ద్వారా నష్టపోయిన ప్రతి ఉద్యోగికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవసర మైతే సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించి స్థానికతను బట్టి పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వాలని అన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని హనుమంతరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్, జిల్లా ఉపా ధ్యక్షులు బండి మహేష్, జిల్లా కార్యదర్శి కాశెట్టి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం రాజేష్, మండల అధ్యక్షులు కాశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కనపర్తి సంతోష్, గడి పెల్లి కిరణ్ పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు





**ప్రజాపక్షం/ముత్తారం :** కార్యకర్తలకు అండగా బిఆర్ ఎస్ పార్టీ ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పేర్కొన్నారు. ఆదివారం ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన మచ్చ అజయ్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించగా, గతంలో బిఆ ర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో పార్టీ నుంచి రూ. 2 లక్షల ప్రమాద భీమా మంజూరైంది. బాధ్యత కుటుంబానికి రూ. 2లక్షల రూపాయల విలువగల చెక్కును అజయ్ తండ్రి మచ్చ లక్ష్మన్ కు అందించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలతోపాటు వారి కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న అజయ్ మృతి చెందగా వారి కుటుంబానికి మంజూరైన బీమా సొమ్మును పార్టీ తరపున అందజేశామని తెలిపారు. ఆపద సమయంలో కార్యకర్తలకు భరోసా ఇచ్చి తమ వంతుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపిపి లు అత్తె చంద్రమౌళి,జక్కుల ముత్తయ్య,మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు,సర్పంచ్ ల ఫోరం మాజీ అద్యక్షుడు నూనె కుమార్,మాజీ సర్పంచ్ ఎర్రం శారద సదానందం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య,పార్టీ మండల ఉపాధ్యక్షుడు బియ్యాని రాజు లతో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ :**

ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామానికి చెందిన బియ్యాని పోచమల్లు , హరిపురం గ్రామానికి చెందిన ఉప్పు శివయ్య లు ఇటీవలే వివిధ కారణాలతో మరణించగ వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరమర్శించి మృతుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలియజేశారు. పుట్ట మధు వెంట మండల పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, సుదాటి రవీందర్ రావు,సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్,మాజీ సర్పంచ్ ఎర్రం శారద సదానందం,మార్కెట్ కమిటీమాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు బియ్యాని రాజు లతో నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# నేడు సిసిఐ పత్తి కొనుగోళ్లు నిలిపివేత

**ప్రజాపక్షం/ జైనూర్ :**జైనూర్‌లో సిసిఐ పత్తి కొనుగోలును సోమవారం నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటి శాఖ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాతావరణ మార్పుల కారణంగా వర్ష సూచన ఉండడంతో పాటు వాతావరణం అనుకూలంగా లేనందున ఒక్క రోజు (సోమవారం) పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. తిరిగి మంగళవారం కొనుగోళ్లను ప్రారంభిస్తామని ఇట్టి విషయాన్ని రైతులు గమనించి సహకరించాలని కోరారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

ఇనగంటి మురళీ మనోహర్ రావు

**ప్రజాపక్షం /రామగిరి :** వెలమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంథని డివిజన్ వెలమ సంఘం గౌరవ అధ్యక్షులు ఇనగంటి మురళీ మనోహర్ రావు డిమాండ్ చేశారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వెలమ సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతినెలా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల వెలమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అవసరమైతే షాద్ నగర్ ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాం, అసెంబ్లీని సైతం ముట్టడించా డానికి వెనుకాడేది లేదని హెచ్చరించారు.

# తాగుడుకు బానిసై ఒకరి ఆత్మహత్య..

**ప్రజాపక్షం/తలమడుగు :**మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన పిట్ల రాములు(35) శనివారం రాత్రి ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తలమడుగు పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివారల ప్రకారం మృతుడు గత సంవత్సరం దుబాయికి వెళ్లి వచ్చి గ్రామంలో కూలి పని చేస్తూ తాగుడుకు బానిస అయ్యాడు.శనివారం రాత్రి భార్యతో గొడవపడి రెండు గంటల ప్రాంతంలో ఇంట్లోని దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.భార్య పిట్ల ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేపసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.మృతునికి ముగ్గురు ఆడపిల్లలున్నట్లు వారు తెలిపారు.

# యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

బుగ్గారం ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పి అశోక్ కుమార్ నేతృత్వంలో నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి కోరారు. ఆదివారం ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 11 న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జాబ్ మేళాలో 50 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని 2 వేల మంది నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఎస్సై వెల్లడించారు.బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో 11గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువతి, యువకులు పోలీసుల ప్రచార పోస్టర్లలో ఉన్న క్యుఆర్ కోడ్ ద్వారా పెద్ద ఎత్తున తమ పేర్లు నమోదు చేసుకోవాలని శ్రీధర్ రెడ్డి సూచించారు.బుగ్గారం మండలంలోని యు వత పోలీసు జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని ఎస్ఐఆకాంక్షించారు.

# డిఎస్‌పి గంగాధర్‌కు ఎమ్మెల్సీ సీటు కేటాయించాలి

గంగాధర్‌కు

సంచార జాతుల పూర్తి మద్దతు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్పీ గంగాధర్‌కు ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిపిరిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సింగజ్యోగి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం సంచార జాతుల జిల్లా అధ్యక్షులు ఒడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నగేష్ అధ్యక్షతన నిర్వహించగా అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి సి. శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలు 52 కులాలు, 12 శాతం జనాభా, ఎస్సీలు 10 కులాలు ఎస్సీ జనాభాలో 20 శాతం, ఎస్టీలు 4 కులాలు, ఎస్టీలలో 10 శాతం జనాభా, మైనార్టీ 14 కులాలు బీసీ కులాల్లో సంచార జాతులుగా ఉన్నాయన్నారు. మా సంచార జాతుల నుంచి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించి మా జాతుల కోసం పోరాటం చేస్తూ ఎన్నో సేవలందించిన డీఎస్పీ మదనం గంగాధర్‌కు మా పూర్తి మద్దతు తెలుపుతున్నానన్నారు. ఆరు ఎమ్మెల్సీలలో మాకు రిజర్వేషన్ ఇవ్వకున్న విద్యవేత్త, ఉద్యోగానికి వీఆర్ఎస్ తీసుకుని పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిగా ముందుకు వస్తున్నారని, ప్రభుత్వం అండగా నిలిచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరుతున్నామన్నారు. సంచార జీవిగా బాల కార్మికుడిగా న్యూస్‌పేపర్ బాయ్‌గా విద్యార్థి నాయకుడిగా క్రీడాకారుడిగా పోలీసు అధికారిగా ప్రజారక్షకుడిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి రాజకీయంగా పట్టభద్రులకు న్యాయం చేయాలని సంకల్పంతో ముందుకవస్తున్న డీఎస్పీ గంగాధర్‌ను గెలిపించాలన్నారు. కష్టాలు తెలిసిన వ్యక్తిని గెలిపిస్తే ప్రజా గొంతు కోసం ప్రజలకు సేవలందిస్తారన్నారు. సమావేశంలో భీంరాజ్, రఘు, నాగేష్, గంగాధర్, గంగారాం, తిమ్మయ్య, కుమార్, ఆనంద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ అమలు చేయాలి



**ప్రజాపక్షం/కెరమెరి:**వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరకణ అమలు చేయాలని టి ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మన ధర్మయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 2025 జనవరి 19న హైదరాబాద్‌లో జరిగే మాదిగల మహా గర్జనకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆగస్టు మాసంలో ఎస్‌సి వర్గీకరణ న్యాయమైందని సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందు ఎస్‌సి వర్గీకరణ చేపట్టే బాధ్యత తమ ప్రభుత్వానిదని ప్రకటించినట్లు గుర్తు చేశారు. అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి జారీ చేసిన ఉద్యోగ నియామకాలకు వర్తింప చేస్తామని ప్రకటించినట్లు తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పునిచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికి వర్గీకరణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడమేంటని ప్రశ్నించారు. ఎబిసిడిలుగా వర్గీకరించాలనే డిమాండ్‌తో జనవరి 19న మాదిగల మహాగర్జనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోతె లక్ష్మణ్, గోగర్ల అశోక్, మాజీ ఎంపిటిసి గోవర్ల రాజయ్య, తిరుసుల్లా సాయికుమార్, మహేష్, గంగాధర్,రాంచందర్, శ్రీకాంత్, వెంకటి ,అజయ్, నగేష్, స్వామి, పాల్గొన్నారు.

# దమ్మన్నపేట్ మల్లన్న జాతర

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**మండలంలోని దమ్మన్నపేట్ గ్రామంలో మల్లన్న జాతర యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు ప్రతి ఒక్క ఇంటి నుండి బోనం ఎత్తుకుని మల్లన్న ఆలయానికి వద్దకు డప్పువాయిధ్యాలతో వెళ్లి మల్లన్నకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు, అన్నపసాదాలు సమర్పించారు. అనంతరం భక్తులు అన్నదాన సత్రంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దమ్మన్నపేట్ యాదవ సంఘం సభ్యులు, గ్రామప్రజలు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని యాదవ సంఘం సభ్యులు అన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/తానూర్ :**ఒకే పాఠశాలలో చదువుకున్న 20082009 బ్యాచ కు చెందిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమకు విద్య బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఆటాపాటలతో ఉల్లాసంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింగ్ రావు,రవి,సురేష్ పవార్,నరసయ్య,సురేఖ,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు తాగునీరు అందజేత



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో గల పుణ్య క్షేత్రమైన మల్లికార్జునస్వామి (దొంగమల్లన్న) జాతరకు వచ్చిన భక్తులకు జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు ముత్యాల స్వామి బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం జాతరకు వచ్చిన భక్తులకు త్రాగునీరు కోసం పాలకుర్తి గంగాధర్ ను సంప్రదించగా వెంటనే స్పందించి సుమారు 20 వేల విలువ గల వాటర్ బాటిల్ ను అందజేయడం జరిగింది. అట్టి బాటిల్ లను ఎస్ ఐ చిర్ర సతీష్ చేతుల మీదగా భక్తులకు అందజేశారు. స్థానిక ఎస్ ఐ ముత్యాల స్వామి,గంగాధర్ ల కు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎస్ ఐ చిర్ర సతీష్ ,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సిద్దు, నరేష్, శివాజీ, పోచమల్లు, మహేష్, నవీన్,అరవింద్,వెంకటేష్,స్వామి,జెలెందర్,శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు అరుణ్,బజరంగ్ దళ్ కన్వీనర్ రమేష్ పాల్గొన్నారు.

# ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బలరాం జాదవ్

**ప్రజాపక్షం/తలమడుగు :**తలమడుగు మండలం కుచలపూర్ గ్రామంలో శ్రీ విట్టల ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం నుంచి ఆదివారం వరకు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా అభిషేకం,పంచసూక్తి,యజ్ఞం,విష్ణు సహస్రనామ స్తోత్రం,తుకారం గాథ,లోక కళ్యాణార్థం లక్ష్మీ నారాయణ కళ్యాణం కాగడ హారతి భగవద్గీత ప్రసాద్ మహారాజ్ రావు ఆధ్వర్యంలో కాల కీర్తన కార్యక్రమం నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఆదివారం చివరి రోజు కావడం తో భక్తులతో ఆలయం కితకిటలాడింది.తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆలయాన్ని దర్శించుకొని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పండరి పూర్ నుంచి వచ్చిన ప్రసాద్ మహారాజ్ రావుత్ ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో బోనగిరి స్వామి,ముత్యాల దేవన్న,రమాకాంత్,ఆశన్న,సుభాష్ గిరిధర్,తోట శ్రీనివాస్,వామన్ విట్టల రుక్మిణి భక్తులు,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..

ప్రవీణ్ జె టోనీ



**ప్రజాపక్షం/తంగళ్ళపల్లి :** తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్,భరత్ నగర్ గ్రామాల్లో ఎస్డీఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన నాలుగు హైమాస్ లైట్లను సిరిసిల్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్ తో కలిసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోని ప్రారంభించారు.ఈ సందర్భంగా టోని మాట్లాడుతూ ప్రజా పాలనలో పల్లెల అభివృద్ధితో పాటు,ప్రజా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి అనేక నిధులను కేటాయిస్తున్నారని పేర్కొన్నారు.ఈ నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి,కేకే మహేందర్ రెడ్డి లకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు భాను,యూత్ నాయకులు నాగరాజు,యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజు,బైరినేని రాము,భరత్ గౌడ్,మల్లేష్ యాదవ్, తిరుపతి గౌడ్ నరేష్ వెంకట్ మాధవ రెడ్డి,హరీష్, రమేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ముఖ్య నాయకుల సమావేశం

**ప్రజాపక్షం/గోదావరిఖని:**గోదావరిఖనిలో జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రావుల మధు ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గస్థాయి జనసేన ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం జరిగింది. గోదావరిఖని 26వ డివిజన్ కార్పొరేటర్, మంచికట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, వ్యాపారవేత్త మంచికట్ల దయాకర్ పాల్గొని మాట్లాడారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జి ఆర్‌కె.సాగర్ సూచన మేరకు త్వరలో తాను జనసేన పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తాను కృషి చేస్తానని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని, తనతోపాటు పలు పార్టీల నాయకులు, యువకులు తరలిరానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంషీర్, మంథని శ్రవణ్, బూస శ్రీనివాస్, రాజశేఖర్, రవీందర్‌లు పాల్గొన్నారు

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**ప్రజా పక్షం/గంభీరావుపేట :** ఈ నెల 10 మంగళవారం రోజున ఉదయం 10:30 నుండి 01:00 వరకు వీర్నాపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక లో గంభీరావుపేట సబ్ డివిజన్ పరిధిలో వున్న ఎల్లారెడ్డిపేట, వీర్నాపల్లి, గంభీరావుపేట, ముస్తాబద్ మండలల కు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ వినియోదారుల సమస్యల పరిష్కారానికి (సిజిఆర్ఎఫ్2, నిజామాబాద్) ను యేర్పాటు చుస్తున్నట్లు చైర్ పర్సన్ ఇ. నారాయణ తెలుపుతు. ఆయా మండలల వినియోగదారులు ఇట్టి వేదికను సద్వినియోగం చెసుకుని. సమస్యలు పరిష్కరించుకోలని కోరారు..

# మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సంగ స్వామి



**ప్రజాపక్షం /వేములవాడ టౌన్:** మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ (ఏం. ఏ. ఏ) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా వేములవాడకు చెందిన సంగ స్వామి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ క్రమంలో అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా సంగ స్వామి యాదవ్ ఎన్నికవ్వగా, కార్యదర్శిగా చింతలపల్లి మునీందర్ రెడ్డి, చీఫ్ ప్యాట్రన్ గా ఎల్లాల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గడ్డం సత్యనారాయణ రెడ్డి, గొట్టే శేఖర్ లు ఎన్నికయ్యారు. వీరితో పాటు జాయింట్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా డాక్టర్ లక్ష్మ ణ్, క్యాషియర్ గా నాయిని శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కటకం చంద్రయ్య, మహిళ విభాగం జనరల్ సెక్రటరీగా రామాం జమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా బెహల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు స్వామి యాదవ్ మాట్లాడుతూ ఒక క్రీడాకారుడిగా, ఆటలపై అమితాసక్తి కలిగిన వ్యక్తిగా క్రీడలతో పాటు క్రీడాకారుల అభివృద్ధిని ప్రోత్సహిస్తానని, భవిష్యత్తులో జరిగే అన్ని రకాల అథ్లెటిక్ పోటీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాకు సంబంధించిన అథ్లెటిక్ క్రీడాకారులు అథ్లెటిక్ పోటీల్లో అన్ని స్థాయిల్లో రాణించేలా వారికి తన వంతు సహకారం అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల గంగాధర్, మహేష్, లింగంపల్లి కిరణ్, బూర్ల శ్రీనివాస్ లతో క్రీడా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు టిపిటిఎఫ్ సంపూర్ణ మద్దతు

* సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలి
* టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమానాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య డిమాండ్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 10నుండి చేపట్టబోతున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దుమాల రమానాథ్ రెడ్డి, విక్కుర్తి అంజయ్య తెలిపారు. శనివారం సిరిసిల్లలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో ఉద్యోగులకు కనీసవేతన చట్టం అమలు కావడం లేదని, వెట్టిచాకిరి విదానం అమలవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో సుమారుగా 19,360 మంది ఉద్యోగులు పని చేస్తునారన్నారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి పని చేస్తున్నప్పటికి, పనికి తగిన వేతనం లభించడం లేదని, ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందన్నారు. ఉద్యోగుల సంక్షేమం దృష్టా సమ్మెను నివారించడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసును వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టై స్కేల్ వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు మందాడి శ్రీనివాస్‌రెడ్డి, రజిని రాణి, జిల్లా కార్యదర్శులు మైలారం తిరుపతి, ఎడ్ల కృష్ణ చైతన్య, చకినాల రామచంద్రం, బుస రాజేందర్ పాల్గొన్నా రు.

# ప్రభుత్వ వైఫల్యంతోనే విద్యార్థులకు ఇబ్బందులు

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే విద్యార్థులు గురుకులాలు, వసతి గృహాల్లో ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్‌వి జిల్లా ఇంచార్జి ముస్తఫా ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు గురుకులాల పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ఎంఎల్‌వి కోవలక్ష్మి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని విద్యార్థి విభాగం నేతృత్వంలో చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 40 పై చిలుకు గురుకులాలు, వసతి గృహాల్లో వారం రోజుల పాటు సందర్శించడం జరిగిందని తెలిపారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రత నాణ్యత లేని భోజనం దర్శనమిచ్చాయని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఎంతో మంది విద్యార్థులు ఎలర్జీతో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు



చల్లటి నీళ్ల స్నానం చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం శ్రద్ధ తీసుసకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన శైలజ కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల ప్రభుత్వ భూమి, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, పార్టీ మాజీ అధ్యక్షుడు గంధం శ్రీనివాస్, బృందం సభ్యులు రాజ్‌కుమార్, తాజ్, సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావు, మాజీ కౌన్సిలర్ మనోహర్, పట్టణ అధ్యక్షుడు హైమద్, నాయకులు నిసార్, శైలేష్, మహేష్ పాల్గొన్నారు.

# అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**డాక్టర్ కావేరి జన్మదినం సందర్భంగా ఆదివారం డాక్టర్ అప్పల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడెం మండలంలోని గోండు గూడెం లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో 200 మందికి ఉచితంగా వైద్య చికిత్సలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు.అనంతరం 69 కుటుంబాలకు చలికాలం దృష్ట్యా దుప్పట్లను స్వెటర్లు పంపిణీ చేశారు.అనంతరం కావేరి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అప్పల చక్రధరి మాట్లాడుతూ రక్తలేమిటో బాధపడుతున్న వారికి ఐరన్ టాబ్లెట్స్ మందులను పంపిణి చేయడం జరిగిందని,అదేవిధంగా పుట్టుకతో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒక బాలికకు,బొడ్డుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న మరొక బాలికకు నిర్మల్ పట్టణంలోని ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి చికిత్సకు ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సావిన్ ఫౌండేషన్ కోశాధికారి అప్పల శశికళ,సభ్యులు తుమ్మల దేవరావు,నారాయణ,అరవింద్,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం

బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్..

**ప్రజాపక్షం/తానూర్ :**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ఈ రోజు తనూరు మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలోని బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఏది అయితే ఎలక్షన్ సమయంలో హామీలు ఇవ్వడం జరిగిందో వాటిని అమలు పరుస్తున్న విషయాన్ని వివరంగా చెప్పడం జరిగింది.ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా ఇచ్చిన హామీలు అమలు చేసేది ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ లో చేస్తున్న పనులు బిజెపి పాలిత రాష్ట్రాలలో లేవు అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ ఫరూక్ దిగంబర్ పటేల్ నారాయణ,రావు చంద్ర శేఖ ర్, సంజు పటేల్, డైరెక్టర్ రామనాథ్ మౌలాల ఖాన్ పాల్గొన్నారు.

# విజ్ఞత మరిచిన చర్యే

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చడం,తెలంగాణ సాధన ఉద్యమంమరుగున పడేసే కుట్ర అనితెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు యూత్ స్టేట్ కన్వీనర్,ఆకుల వివే పటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమం నడిచొచ్చిన పాదముద్రలు చెరిపివేయాలని ఆలోచించడం, ఆ దిశగా ప్రయత్నించడం ఆధిపత్య ఆంధ్రా మనస్తత్వానికి దర్పణమని ,గెలుచుకోవాల్సిన మనసులను గాయ పరు స్తున్నారని, చరిత్రను సృష్టించాలన్నా, తిరగరాయా లన్నా ప్రజామోదం, ఆదరణ, నిస్వార్థ ఆచరణ ద్వారా మాత్రమే సాధ్యమని, రాజకీయాలు వేరు, తెలంగ సంస్కృతి వేరుఅని, ప్రతీదీ రాజకీయ కోణంలో చూసినట్లయితే అభాసుపాలయ్యే ప్రమాదమున్నదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. అట్లాంటి విజ్ఞత మరిచిన చర్యే తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చడమని,తెలంగాణ సాధన ఉద్యమం మరుగున పడేసేందుకే కుట్ర జరుగుతున్నదని,తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు యూత్ స్టేట్ కన్వీనర్ ఆకుల వివే పటేల్ ఆరోపించారు.

# ఈనెల 11న సీజ్ చేసిన ఇసుక వేలం

**ప్రజాపక్షం/ముత్తారం :** ఎలాంటి అనుమతులు లేకు ండా అక్రమంగా తరలిస్తున్న ఇసుకను, అలాగే అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంపులను పోలీసులు, రెవె న్యూ ,మైనింగ్ అధికారులు సీజ్ చేసిన ఇసుకను డిసెంబర్ 11వ తేదీన తాసిల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం పాట ని ర్వహించనున్నట్లు తాసిల్దార్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మం ప ల్లి గ్రామ శివారులో మానేరు వాగు నుండి ఎలాంటి అను మతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుకను, అ లాగే అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను ఏప్రిల్ 24వ తేదీన రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు ప ట్టుకొని ఆ ఇసుకను సీజ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే పట్టుకున్న ఇసుక సుమారు 60 ట్రిప్పులు, ఆ ఇసుక విలువ 1,13,400 రూపాయలు ఉంటుందని సీజ్ చేసిన ఆ ఇసుకను ఈనెల 11వ తేదీన బహిరంగ వేలంపాట తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఆసక్తిగల వారు 5000 రూపాయల ధరవత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాల్సి ఉంటుందని తాసిల్దార్ సుమన్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా మహా పడిపూజ..

**ప్రజాపక్షం/కుంటాల :**మండలంలోని కల్లూరు గ్రామంలో వాసవి విద్య సంస్థలలో మహాపడి పూజామహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆదివారం స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి భక్తి గీతాలు ఆలపించారు.కేరళ సంప్రదాయ పద్ధతిలో మహా పడిపూజ శ్రీ ఎస్ ఆచార్య అత్రేయ (అంబార్ పేట్) హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కొనసాగింది.ముందుగా గణపతి,సుబ్రమణ్య స్వామి,అయ్యప్ప విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థ ప్రాసాదాలు స్వీకరించారు.అనంతరం అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్,శ్రీనివాస్ గౌడ్,కాడార్ల హరి ప్రసాద్,శ్రీనివాస్,అధ్యాపకులు,విద్యార్థులు,అయ్యప్ప స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

**ప్రజాపక్షం/చింతలమానేపల్లి :** మండల కేంద్రంలోని శివాజి చౌరస్తాలో ఎస్ఐ నరేష్ ఆదివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు లేనివారికి జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు స్తామని తెలిపారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని,వాహనదారులు హెల్మె ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తు చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎస్ఐవెంటపోలీసుసిబ్బంది ఉన్నారు.

## వేర్వేరు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/ చింతలమానేపల్లి :** మండలంలోని గూడెం గ్రామానికి చెందిన బోయిరే భీమయ్య ద్విచక్ర వాహనంపై చిత్తం వైపు వస్తుండగా వెనకాల నుండి వస్తున్న మహారాష్ట్రకు చెందిన కారు ఢీ కొట్టడంతో రెండు కాళ్లకు గాయాలయ్యాయి. దీంతో కుటుంభీంకులు వెంటనే క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. ఢీ కొట్టిన కారు డ్రైవర్ గమనించకుండానే కర్జెవెల్లి వరకు రాగా ఆ గ్రామానికి చెందిన కొందరు కారును వెంబడించి కర్జవెల్లి వద్ద ఆపి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అదే విధంగా మండల కేంద్రానికి చెందిన రామగిరి వెంకటేష్ బైక్ మీద నిత్యవసర సరుకులు తీసుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో ఎస్‌సి కాలనీ వద్ద బైక్‌కు కుక్క అడ్డు రావడంతో తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి కిందపడడంతో కాలు విరిగింది. గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని సిర్పూర్ ఆసుపత్రికి తరలించారు.

## ఎఎంసి చైర్మన్‌కు సన్మానం

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కచ్చకాయల ఎల్లయ్యను మండల శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం కచ్చకాయల ఎల్లయ్య నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను చైర్మన్‌గా నియమించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షుడు పరుశురాములు, మాజీ ఉప సర్పంచ్ వంగపల్లి దేవరాజు, బిక్కునూరి భూమలింగం, వంగపెల్లి బాలయ్య, రామచంద్రం, సంఘంసభ్యులుపాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండల జైన గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. జగిత్యాల పట్టణంలోని భారతి పిల్లల ఆసుపత్రి వైద్యులు డా. రాచకొండ శ్రీనివాస్, స్త్రీల వైద్య నిపుణులు డా. రాచకొండ నాగరత్నలు సుమారు 200 మందిని పరిక్షించారు. అవసరమైన రోగులకు లక్ష రూ.లు విలువ గల మందులను ఉచితంగా అందజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక యువనేత గుడ్ల విజయ్ కుమార్, మహేశ్వరీలు ఏర్పాటు చేశారు.

# షాద్‌నగర్ ఎమ్మెల్యేపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి



**ప్రజాపక్షం/వీణవంక:**వెలమ జాతిని కించపరిచే విధంగా మాట్లాడిన షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వెలమ కులస్తులు డిమాండ్ చేశారు. వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు వెలమ కులస్తులు మాట్లాడారు. నేటి సమాజంలో ప్రజల ద్వారా ఎన్నుకున్న ప్రజాప్రతినిధి అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండడమే కాకుండా సముచిత స్థానం కల్పిస్తూ అన్ని వర్గాలతో సమిష్టిగా మాట్లాడి మంచిగా ఉండాల్సిన తరుణంలో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు వెలమ కులస్తులను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీణవంక మండల వెలమ సంఘం అధ్యక్షుడు పారావు, ఉపాధ్యక్షుడు గొట్టి ముక్కుల రవీందర్‌రావు, కొక్కిరాల సంపత్‌రావు, తక్కలపల్లి సంపత్‌రావు, గొట్టిముక్కుల సంపత్‌రావు, గొట్టిముక్కుల రాజేశ్వర్ రావు, కొక్కిరాల శ్రీనివాస్ రావు, కొక్కిరాల వేణుగోపాల్ రావు, మాసాడి చొక్కారావు, రాజేశ్వర్ రావు, పడిదల ఆగంరావు, కొక్కిరాల స్వామి, రాజేశ్వర్‌రావు, యుగేందర్ రావులు ఉన్నారు.

# ప్రభుత్వ మిగులు భూమిని ఇందిరమ్మ ఇండ్లకు ఇవ్వాలి



**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండలంలోని మొలంగూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ మిగులు భూమిని అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇవ్వాలని కోరుతూ యువజన సమితి మొలంగూర్ గ్రామశాఖ అధ్యక్షుడు మోరె గణేష్ ఆధ్వర్యంలో శంకరపట్నం అంబేద్కర్ కూడలి వద్ద ఈ నెల 11న రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మొలంగూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 703 సర్వే నెంబర్ 378లో కొన్ని ఎకరాల ప్రభుత్వ మిగులు భూమిలో కొంత భాగాన్ని ఎస్‌టి,ఎస్‌సి బిసి, మైనార్టీ కుటుంబాలకు ఇందిరమ్మ పథకం కింద ఇండ్ల నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. కాగా మిగతా భూమిని కొందరు భూస్వాములు ఆక్రమించుకున్నారని, అట్టి భూమిని ప్రభుత్వ అధికారులు పూర్తి విచారణ జరిపించి ఆ మిగులు భూమిలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకం కింద భూమిలేని ఎస్‌టి,ఎస్‌సి బిసి మైనార్టీల నిరుపేదలను గుర్తించి అట్టి భూమిని ఇండ్ల నిర్మాణం కోసం వారికి కేటాయించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు సంబంధించిన ప్రతి ఒక్కరూ హాజరై రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు.

# శరీర దానానికి ముందుకు వచ్చిన విశ్రాంత ఉపాధ్యాయ దంపతులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తన పదవీ విరమణ సభలోమరణానంతరం దేహదానం కోసం ముందుకు వచ్చారు ఓ ఉపాధ్యాయుడు.ఇటీవల ఉద్యోగ సంఘాల నేత,విశ్రాంత ఎంఈఓ వీరగోని పెంటయ్య తన సతీమణి లక్ష్మి మృతిచెందగా, ఆమె పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల కోసం చలి మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థకు అందజేసిన విషయం తెలిసిందే.ఆ స్ఫూర్తితోనే తాము కూడా మరణానంతరం దేహ దానం చేస్తామని సదరు ఉపాధ్యాయ దంపతులు ప్రకటించారు.పెద్దపల్లి జిల్లా గుర్రంపల్లి గ్రామ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నేదునూరి కనకయ్య పదవీ విరమణ కార్యక్రమం ఆదివారం పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా రేణుక కనకయ్య దంపతులు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో శరీరదానానానికి ముందుకు రాగా వారిని ఫౌండేషన్ ప్రతినిధులు శాలువతో సత్కరించి,గ్రీన్ గిఫ్ట్ జ్ఞాపిక అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ సభ్యునిగా నేత్ర, అవయవ ,శరీర దాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే అవకాశం లభించింది అన్నారు. ఈ కార్యక్రమాల స్ఫూర్తితో మరణానంతరం త మ దంపతులుదేహదానం చేయాలనే నిర్ణయానికి వచ్చిన ట్లు చెప్పారు.ఆదర్శవంతమైన ఈ నిర్ణయం పట్ల పదవి విరమణ సభకు అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికారు లు సురేంద్ర కుమార్,ఆగయ్య,జిల్లా టిపిటి ఎఫ్ నాయకు లు పోచయ్య, పరుశురాములు,రాజనర్సు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జానకి, ప్రాథమిక పాఠశాల హెచ్.యం సుమిత్ర,గ్రామ నాయకులు నర్సింహా రెడ్డి, తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి, కనుకయ్య చిన్ననాటి స్నేహితులు నర్సయ్య,రాజయ్య,ఎర్రన్న ,కిష్ట య్య దేహదాన నిర్ణయం తీసుకున్న దంపతులను సత్కరిం చి, వారి నిర్ణయాన్ని అభినందించి, ధన్యవాదాలు తెలిపా రు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2003 2004లో పదవ తరగతి చదివిన విధ్యార్థులు పాఠశాల ప్రాంగణంలో కలుసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి పూర్వ విద్యార్థులందరూ ఒక చోట చేరడంతో సందడి నెలకొంది. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విధ్యార్థుల సమ్మేళనం నిర్వహించడానికి కృషి చేసిన నహీం పాషా, సురేష్‌లను విధ్యార్థులు ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు మధునయ్య, లక్ష్మ య్య, జగన్మోహన్‌రెడ్డి, తిరుపతి, సర్వోత్తమ్ రెడ్డి, వేణు, శ్రీను, పూర్వ విధ్యార్థులు నహీం పాషా, సురేష్,సురేందర్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి,గణపతిరాజు,రాములు,మహేందర్,మమతతోపాటు తదితరులుపాల్గొన్నా రు.

## నేడు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ జైనూర్ :** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖీద్ అహేమద్ ఆదివారం తెలిపారు. ఉదయం 9 గంటలకు మార్కెట్ యార్డులోని నిర్వహించే జన్మదిన కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

## తప్పిపోయిన బాలుడు.. తల్లిదండ్రులకు అప్పగింత

**ప్రజాపక్షం/రామగుండం:**జార్ఖండ్ నుంచి అనుకోకుండా రైలు ఎక్కి రామగుండం రైల్వే స్టేషన్‌లో దిగిన బాలుడిని ఈనెల 5న స్థానిక ఆర్‌పిఎఫ్ పోలీసులు గుర్తించి అధికారుల సాయంతో తిరిగి తల్లిదండ్రులకు అప్పగించారు. ముందుగా రైల్వే స్టేషన్‌లో దొరికిన బాలుడిని గుర్తించి జిల్లా బాలుర రక్షణాధికారి కమలాకర్‌కు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సూచనతో రామగుండంలోని తబితా ఆశ్రమంలో సంరక్షణకై బాలుడిని ఉంచారు. అనంతరం 1098 చైల్డ్ హెల్ప్ లైన్ వారికి తెలియజేయడంతో వారు బాలుడి తల్లిదండ్రుల వివరాలు సేకరించి సమాచారం ఇచ్చారు.ఆదివారం రామగుండం 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమర్, సిడబ్ల్యుసీ ఛైర్‌పర్సన్ గట్టు శ్రీధర్, సభ్యులు బి . శ్యామ్ సుందర్, నీలం ఐలయ్య, వి.సుమలత, ఆశ్రమ నిర్వాహుకుడు బి.వీరేందర్‌నాయక్‌ల సమక్షంలో బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఆర్‌పిఎఫ్ రామగుండం సిఐ బి.సురేష్‌గౌడ్ తెలిపారు

## జాతీయ ,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

### ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఇటీవల జాతీయ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న సంపత్ కుమార్, పాకాల శంకర్ గౌడ్‌లను పట్టభద్రులను ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి గార్డెన్ సిరిసిల్లలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని అభినందించి సన్మానించారు.

## విద్యార్థులకు కరాటేలో పతకాలు



**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:** ఆదివారం హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియం లో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ లో ఇల్లంతకుంట మండలం లోని గాలిపల్లి శ్రీ సా యి విద్యానికేతన్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు పతకా లు సాధించారు. పతకాలు సాధించిన వారిలో ప్రణవ్ గోల్డ్ మెడల్, హర్షిత్ రెడ్డి సిల్వర్ మెడల్, కౌశిక్ బ్రాంజ్ మెడల్ లు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ సుధగొని రమేష్, ప్రిన్సిపల్ కళ్యాణి, కరాటే మాస్టర్ శ్రీనివాస్ లు అభి

## నిబంధనలు పాటిస్తూ అభ్యర్థులు గ్రూప్ 2పరీక్షలకు హజరు కావాలి

### * జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలకు హజరు కావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15,16న ఉదయం 10గంటల నుండి 12.30 గంటల వరకు, మద్యాహ్నం 3గంటల నుండి 5.30 వరకు రెండు సెషన్లు గ్రూప్ 2పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులకు అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్దం చేశామని, డిసెంబర్ 9నుండి అభ్యర్థులు తమ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్‌లో 8.30 నుండి, మద్యాహ్నం సెషన్‌లో 1.30 నుండి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మద్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తామని, దీని తరువాత పరీక్షా కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు.